# కేసిరెడ్డి పల్లిలో ముగిసిన క్రికెట్ పోటీలు...

## ముగింపు సమావేశంలో పాల్గొన్న ఎస్సై హమీద్..

## ఫైనల్ లో గెలుపొందిన ఈగల్స్ టీం...




ప్రజా గొంతుక బచ్చన్నపేట: బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డి పల్లిలో క్రికెట్ ప్రీమియర్ లీగ్ (కెపిఎల్) క్రీడలు ఉత్సాహంగా జరిగాయి. గ్రామంలోని ఐదు టీములుగా ఏర్పడి పోటాపోటీ ఆటలో పాల్గొన్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా ఆటను వీక్షించి ఎంజాయ్ చేశారు. ఫైనల్ కు చేరిన ఈగల్స్ టీం (కెప్టెన్ కాపర్తి హరి ప్రసాద్) మూఫసా టీం ( కెప్టెన్ బందెల రాజు) మధ్య మ్యాచ్ ఉత్కంఠగా కొనసాగింది. చివరికి ఈగల్స్ జట్టు గెలుపొందింది. విజేతలకు ఎస్సై చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అదే గ్రామానికి చెందిన బొంగోని రాజు గౌడ్ తన తండ్రి రాజయ్య గౌడ్ జ్ఞాపకార్ధంగా మెమెంటోలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో మల్లవరం వెంకటేశ్వ రెడ్డి, మల్లవరం శ్రీధర్ రెడ్డి, నర్రా భాస్కర్ రెడ్డి, బద్దీపడిగే వేణు, నాంపల్లి సోములు, కాపర్తి శేఖర్, ఇమ్మడి మధుసూదన్ రెడ్డి, వద్దుల అంబాదాస్, నర్రా దామోదర్ రెడ్డి, నీల మధు, జి. భాస్కర్, బాల్నే రమేష్, ఎం. సాగర్, రాజమౌళి, తుడుం అజయ్, డి.కరుణాకర్, మల్లవరం అరవింద్ రెడ్డి, కెపిఎల్ ఆర్గనైజర్స్ కంతి భాస్కర్, నీల బాపిరాజు , కంతి ప్రశాంత్, బాల్నే రాజేష్, ఇమ్మడి వినేష్ రెడ్డి, ఇమ్మడి తిరుపతిరెడ్డి, నర్ర రాజేందర్ రెడ్డి, దామెర అజయ్, బన్నీ, బందెల దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.